*

*   *

# మన గృహాలు

అతడొక ఏకాకి.

అతని తెలుపుదీరిన వెంట్రుకలు, గడ్డం చిందరవందరగా అటుఇటు వ్రేలాడుతుండేయి.

అన్నీ అనుభవించినాడు–నేడో రేపో అనుకుంటుండేవారు ప్రజలు.

ఆగర్భశ్రీమంతుడై, ధనధాన్యాదులతో, భార్యాబిడ్డలతో తులతూగుతూవుండటము సంవత్సరాలు దొర్లిపోయినాయి నిముసాల్లా.

అతని వైభవము, భాగ్యం మాసిపోగానే అలాటి అతనిగృహ మరణ్యమైపోయినది. తలెత్తి తన గృహాన్ని చూడ్డానికే దుఃఖించేవాడు. ఆతలపాతని హృదయంలో కలిగినప్పుడు ఆనాడాతని కళ్లు ఎరుపు తేరేవుండేవి. నిముసాలు గడిచిపోయినాయి సంవత్సరాల్లా అలాగే ఒంటిరిగా ఏడుస్తూ ఒకచోటపడుండేవాడు.

అతనిభార్య బిడ్డలకోసం ఏడుస్తూనే అతనిరక్షణకి జాగ్రత్తవహిస్తేనే లేకపోతే అంతే. ఎప్పటిలానే. మళ్ళీ తేరుకొన్నాడు. అతనిగృహాన్ని మళ్ళీ పూర్వపు వైభవం అలంకరించింది. తన ఒక్కబిడ్డనే చూచుకొంటూ తన తక్కినబిడ్డల్ని వారిమధురవచనోక్తుల్ని మరచిపోయేడు.

అతని ఆఖరుదశలో..

భార్య అతన్నివిడిచిపెట్టి వినిర్మలపరంజ్యోతిలో కలిసిపోయింది.

గృహం తనదారిని చూచుకొన్నది. అప్పటికతడు విరక్తినుసరించి అనుకొన్నాడుగదా, "ఎప్పటికైనా ఎలానయినా ఏరికైనా ఇంతేగదా"అని. అతనిబిడ్డ వారికోసం ఏడ్చిఏడ్చి సొమ్మసిల్లినాడు.

మనగృహాలుకూడా ఆగృహానుసరణాలేగా!

శ్రీమతి.
సూరత్తు
నాగమజెమ్మగారు

*

*   *